Digital, tmedia.net.in

టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

www.tmedia.net.in

సంపుటి : 8
సంచిక : 282
పేజీలు : 3
సోమవారం-11 మే, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే శక్తివంతం

ప్రధాని మోదీ

టీ మీడియా, మే 10, ఢిల్లీ బ్యూరో

రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే అత్యంత శక్తివంతమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సమాజ శక్తిని మేల్కొల్పినప్పుడే ఏ ఉద్యమమైనా విజయవంతమవుతుందని అన్నారు. సమాజాన్ని ఏకం చేయడంలో గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ విశేష పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఆదివారం బెంగళూరు పర్యటనలో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగా నిర్మించిన ధ్యాన్ మందిర్?ను ప్రారంభించారు. అనతంరం మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.భారత ఆధ్యాత్మిక విలువలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ పురాతన సంప్రదాయాల నుంచే స్ఫూర్తి కొనసాగుతోంది. ఆ స్ఫూర్తితోనే 45 ఏళ్ల క్రితం శ్రీశ్రీ రవిశంకర్ 45 ఏళ్ల క్రితం ఆర్ట్ ఆఫ్ లివింగ్ అనే విత్తనం నాటారు. ఈరోజు అది మహా వటవృక్షంలా ఎదిగింది. ఏ ఉద్యమమైనా సమాజ శక్తి తోడైతేనే విజయం సాధిస్తుంది. ప్రతి ముఖ్యమైన కార్యక్రమానికి సమాజ శక్తిని మేల్కొలపడం అత్యవసరం. నేను ఎప్పుడూ ఒక విషయాన్ని నమ్ముతాను. రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే ఎక్కువ శక్తివంతం. దేశ నిర్మాణంలో ప్రజలు చురుకుగా పాల్గొంటేనే ఏ ప్రభుత్వం విజయవంతమవుతుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



విజయ్ అనే నేను..

- తమిళనాడు సీఎంగా ప్రమాణస్వీకారం
- 9 మంది టీవీకే మంత్రులుగా

టీ మీడియా ,మే 10 , చెన్నై:తమిళ రాజకీయాల్లో కొత్తశకం మొదలైంది. దాదాపు 50 ఏళ్ల తర్వాత తమిళనాడులో కొనసాగుతున్న ద్విముఖ రాజకీయ నిర్మాణాన్ని సమర్థవంతంగా బద్దలుకొట్టి కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది టీవీకే పార్టీ. ఏళ్ల నాటి చరిత్రను తిరగరాస్తూ పార్టీ అధినేత విజయ్ రాష్ట్ర కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ విజయ్ చేత సీఎంగా ప్రమాణస్వీకారం చేయించారు. ఇక సీఎం తర్వాత 9 మంది టీవీకే ఎమ్మెల్యే రాష్ట్ర నతన మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

అయితే విజయ్ కొత్తగా ప్రమాణస్వీకారం చేయనున్న ఈ టీవీకే ఎమ్మెల్యేలంతా విజయ్ కొత్త కేబినెట్‌లో ఉండనున్నారు. వారిలో ఆధవ్ అర్జున, సెంగోట్టియాన్, బుస్సీ ఆనంద్, అరుణ్ రాజ్, కీర్తన, వెంకట్రామన్, నిర్మల్ కుమార్, రాజమోహన్, టీకే ప్రభు ఉన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తమిళనాడు మాజీ సీఎంలు స్టాలిన్, పళనిస్వామి , సినీ తారలు హాజరయ్యారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ విజయ్ చేత ప్రమాణం చేయించగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ప్రముఖులు హాజరయ్యారు. ప్రముఖ నటి త్రిష, విజయ్ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలివచ్చారు.త ప్రమాణస్వీకారం చేసిన విజయ్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదవీకాలం అత్యంత విశిష్టంగా సాగాలని కొరుకుంటున్నట్టు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, కేంద్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వంతో కలిసి పనిచేయడం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.అయితే ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చెన్నై వ్యాప్తంగా 20 కీలక ప్రదేశాలలో ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. దీనికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు చెన్నై మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు. మెరీనా బీచ్, బేసెంట్ నగర్ బీచ్, అన్నానగర్ టవర్ పార్క్, సెంట్రల్, సెమ్మొళి పొంగ, కతిపార జంక్షన్‌లో స్క్రీన్లు ఏర్పాటు చేశారు. విజయ్ సినీదర్శకుడు చంద్రశేఖర్ దంపతులకు 1974 జూన్ 22న చెన్నైలో జన్మించారు. చెన్నైలోని లయోలా కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్ చదువుతూ సినిమాల కోసం మధ్యలోనే విద్యాభ్యాసం ఆపేశారు. 1980ల్లోనే బాలనటుడిగా పలు చిత్రాల్లో నటించారు. 1992లో తండ్రి చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన 'నాలైయ తీర్పు' సినిమాతో కథానాయకుడిగా అరంగేట్రం చేశారు. 34 ఏళ్ల సినీ ప్రయాణంలో దాదాపు 70 సినిమాల్లో నటించి అనేక రికార్డులు నెలకొల్పారు. తమిళ దళపతిగా ఖ్యాతి గడించారు.2009లోనే విజయ్ మక్కల్ ఇయక్కంపేరిట ఫ్యాన్ క్లబ్‌లు ఏర్పాటు చేసి సామాజిక సేవా చేయడం ప్రారంభించారు. తొలినాళ్లలో సామాజిక సేవ వేదికగా ఉన్న వీఎంఐ 2011 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే నేతృత్వంలోని కూటమికి మద్దతిచ్చింది. దీంతో విజయ్ రాజకీయ ఆకాంక్ష తొలిసారి బయటపడింది. 2020లో ఈ వీఎంఐని విజయ్ తండ్రి రాజకీయ పార్టీగా రిజిస్టర్ చేయించారు. అయితే, దీన్ని విజయ్ నాడు బహిరంగానే వ్యతిరేకించారు.2024 ఫిబ్రవరి 2న తమిళ వెట్రి కళగం పార్టీని విజయ్ స్థాపించారు. పార్టీ పెట్టిననాటి నుంచి విజయ్ అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో కరూర్‌లో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది చనిపోగా సుమారు 100 మందికి గాయాలయ్యాయి. ఈ వ్యవహారం సీబీఐ దర్యాప్తునకు దారితీసింది. విజయ్‌ను సీబీఐ పలుమార్లు విచారించింది.కరూర్ ఘటన తర్వాత విజయ్ ర్యాలీలపై ప్రత్యర్థులు విమర్శలు గుప్పించారు. అయినా ఎక్కడా వెనక్కి తగ్గని విజయ్ సభలు, రోడ్ షోలతో ప్రచారంలో దూసుకుపోయారు.

ఈ క్రమంలో ఆయన చివరి సినిమాగా ప్రకటించిన పొలిటికల్ యాక్షన్ చిత్రం జననాయగన్‌కు కూడా అనేక అవాంతరాలు ఎదురయ్యాయి. ఎన్నికలకు ముందే విడుదల కావల్సిన ఈ చిత్రం సెన్సార్ అనుమతి రాక అనేకసార్లు వాయిదా పడింది. ఇటీవల విడుదలకు ముందే సినిమాలోని కొన్ని సన్నివేశాలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. వైవాహిక జీవితంలోనూ భార్యతో తలెత్తిన విభేదాలు.. విడాకులకు దారి తీశాయి. ప్రస్తుతం విజయ్ దంపతుల విడాకుల కేసు విచారణ దశలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో తన భార్యకు 12.60 కోట్లు అప్పుగా ఇచ్చినట్లు పేర్కొనడంపై వివాదం చెలరేగింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఎన్ని సవాళ్లు ఎదురైనా వెనకడుగు వేయని దళపతి తమిళనాట అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించారు.

నేను మీ అందరివాణ్ణి మూడు ఫైల్స్ పైన మొదటి సంతకం

తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన జోసెఫ్ విజయ్, ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఫైల్?పై తొలి సంతకం చేశారు. ఆ తర్వాత యాంటీ డ్రగ్ టాస్క్‌ఫోర్స్, మహిళల రక్షణకు ప్రత్యేక దళం దస్త్రాలపై విజయ్ సంతకాలు చేశారు. తమిళనాడుకు ఇది సరికొత్త ప్రారంభమని ప్రమాణస్వీకార కార్యక్రమంలో వెల్లడించారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో విజయ్?తో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ సీఎంగా ప్రమాణం చేయించారు.

అయితే సీఎంగా ప్రమాణం చేశాక విజయ్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తమిళనాట లౌకిక, సామాజిక, న్యాయశకం మొదలైందని అన్నారు. తాము సాధ్యమయ్యేవే చెబుతామని, చెప్పిందే చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మిత్రులైనా శత్రువులైనా అందరికీ ఒకే చట్టమని స్పష్టం చేశారు. తాను విజయ్ మామ అని, అన్నీ మంచి పనులు చేస్తాడని చెప్పారు.డైరెక్టర్ కుమారుడు నేడు సీఎం అయ్యాడని, తాను అందరివాడినని విజయ్ తెలిపారు. ఎన్నో కష్టాలను అధిగమించి ఈ స్థాయికి వచ్చానని, తనను ఎంతోమంది ఎన్నోరకాలుగా ఇబ్బందిపెట్టారని ఆరోపించారు. కానీ అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని తెలిపారు. టీవీకేలో ఒకే ఒక అధికార కేంద్రం ఉందని, అది విజయ్ మాత్రమేనని స్పష్టం చేశారు. తమిళనాడులో ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చిందని తెలిపారు. హామీల అమలుకు కొంత సమయం ఇవ్వండని, డీఎంకే ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని ఆరోపణలు చేశారు.

- సచివాలయానికి వెళ్లి బాధ్యతలు

ప్రమాణ స్వీకారం అనంతరం సచివాలయానికి వెళ్లిన విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నూతన సీఎంకు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు. తమిళనాడు కేబినెట్‌లో ప్రస్తుతం మిత్రపక్షాలకు నేతలకు చోటు దక్కలేదు. మిత్రపక్షాలను సంప్రదించి తర్వాత కేబినెట్ విస్తరణ చేయనున్నట్లు సమాచారం. విజయ్ తల్లిదండ్రులు చంద్రశేఖర్, శోభా చంద్రశేఖర్, ఇతర కుటుంబ సభ్యులు, టీవీకే నాయకులు, మద్దతు ఇచ్చిన పార్టీ నాయకులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలివచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు. కార్యకర్తలు, సినీ ప్రముఖులు సైతం విజయ్ ప్రమాణ స్వీకారానికి వచ్చారు.

- మోదీ, ఖర్గే విషెస్

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్?కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఆయన పరిపాలన అద్భుతంగా సాగాలని ఆకాంక్షించారు. ప్రజల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తుందని అన్నారు. మరోవైపు విజయ్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందనలు తెలిపారు. రాష్ట్ర రాజకీయ, సామాజిక చైతన్యాన్ని దీర్ఘకాలంగా నిర్వహిస్తూ వస్తున్న ఆదర్శాలు, పాలనను ముందుకు నడిపిస్తాయని తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు.

సైబరాబాద్ అతి పెద్ద ఉపాధి కేంద్రంగా మారింది

దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది : ప్రధాని మోదీ

టీ మీడియా ,మే 10 , హైదరాబాద్ బ్యూరో :

రాష్ట్రాల అభివృద్ధి లేనిదే దేశాభివృద్ధి సాధ్యం కాదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పదేళ్లుగా గుజరాత్‌కే ఎక్కువ నిధులు ఇచ్చారని రేవంత్? రెడ్డి అంటున్నారని, కేంద్రం పదేళ్లలో గుజరాత్‌కు ఎంత ఇచ్చిందో చెప్పాలని రేవంత్? రెడ్డిని ప్రశ్నిస్తున్నా అంటూ ఛలోక్తులు విసిరారు. దీంతో అందరి ముఖాల్లో నవ్వులు పూశాయి. మూడోసారి ప్రధాని అయ్యాక తొలిసారి తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ హైదరాబాద్ హైటెక్?సిటీలోని హెచ్?ఐసీసీ నుంచి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వర్చువల్?గా చేశారు. ?

- పెద్ద ప్రాజెక్టులు సైబరాబాద్‌లోనే

గుజరాత్‌తో సమానంగా తెలంగాణకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని మోదీ ప్రకటించారు. సైబరాబాద్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, అనేక పెద్ద ప్రాజెక్టులు ఇక్కడ ప్రాణం పోసుకుంటున్నాయని తెలిపారు. సైబరాబాద్ అతి పెద్ద ఉపాధి కేంద్రంగా మారిందన్న మోదీ, సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఈవీ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. వరంగల్ పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, టెక్స్‌టైల్ రంగంలో వరంగల్ పీఎం మిత్ర పార్కు కీలక పాత్ర పోషిస్తుందని ఆకాంక్షించారు. దీంతో అక్కడ ఉద్యోగావకాశాలు భారీగా వస్తాయని చెప్పారు.సైబరాబాద్? సామర్థ్యం జాతీయంగా, ప్రపంచవ్యాప్తంగా ఉంది. తెలంగాణకు, దేశానికి వికాస కేంద్రంగా దోహదపడుతోంది. సైబరాబాద్ తెలంగాణకు దేశానికి పెద్ద ఉత్పత్తి తయారీ కేంద్రంగా అవతరించింది. అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఈవీ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది" -నరేంద్రమోదీ, ప్రధానమంత్రి

- రేవంత్ రెడ్డిపై మోదీ ఛలోక్తులు

ఉమ్మడి ఏపీ కంటే తెలంగాణకు రైల్వే బడ్జెట్ పెంచామని ప్రధాని మోదీ తెలిపారు. హైవేలపై కేంద్రం రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని, వాటి అభివృద్ధి ద్వారా తెలంగాణ కూడా లాభపడుతోందని అన్నారు. ఉమ్మడి ఏపీలో రైల్వే బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కూడా దక్కేవి కావని గుర్తు చేశారు. ఇప్పుడు ఒక్క తెలంగాణకే రూ.ఐదున్నర వేల కోట్లు కేటాయించామని తెలిపారు. 'సీఎం రేవంత్‌రెడ్డి గారూ ఇది వింటున్నారా? తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భరోసా ఇస్తుంది' అని ప్రధాని మోదీ ప్రత్యేకంగా చెప్పారు. తెలంగాణ వికసిస్తే దేశం కూడా వికసిస్తుందని అన్నారు.అంతకుముందు హైదరాబాద్?లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, అజహరుద్దీన్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల, ధర్మపురి అర్వింద్, రఘునందన్ రావు, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ఘనస్వాగతం పలికారు. మోదీ పర్యటన దృష్ట్యా మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

- బిజీబిజీగా ప్రధాని మోదీ షెడ్యూల్

ప్రధాని తెలంగాణలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను హైటెక్?సిటీలోని హెచ్?ఐసీసీలో వర్చువల్?గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఇందులో హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్లో భాగంగా గుడెబల్లూర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ.3,180 కోట్లతో నిర్మించనున్న 4 లేన్ల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.రూ.2,360 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కాజీపేట--విజయవాడ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులో భాగంగా పూర్తయిన రూ.1,250 కోట్ల వివిధ విభాగాల పనుల ప్రారంభోత్సవంకాజీపేటలో రూ.300 కోట్లతో నిర్మించిన రైల్ అండర్ రైల్ బైపాస్ లైన్ ప్రారంభం.వరంగల్‌లో రూ.1700 కోట్ల అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన పీఎం మిత్ర పార్క్(కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్) ప్రారంభం.రూ. 610 కోట్లతో హైదరాబాద్ మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్మించిన అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్‌ను మోదీ ప్రారంభించారు.

మోదీ ఆశీర్వాదం ఉంటే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది

- సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా ,మే 10 , హైదరాబాద్ బ్యూరో :

ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాదని, ఇది అభివృద్ధి ఉత్సవమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ముందుకెళ్లేందుకు అవసరమైన అభివృద్ధి ఉత్సవమని, ప్రధాని ప్రణాళిక అయిన వికసిత్ భారత్‌తో కలిసి నడుస్తామని ప్రకటించారు. హైదరాబాద్?లోని హెచ్‌ఐసీసీలో ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానితో పాటు రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

- తెలంగాణ ప్రాజెక్టులపై మోదీ దృష్టి సారించాలి

ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయిపోయాయని, ఇప్పుడు రాజకీయాలు మాట్లాడాల్సిన పని లేదని రేవంత్ పేర్కొన్నారు. అభివృద్ధి గురించే మాట్లాడదామని వ్యాఖ్యానించారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా పెట్టుకున్నామని గుర్తు చేసిన ఆయన, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని తెలంగాణ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. 2034 నాటికి తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ ఆశీర్వాదం ఉంటే తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందని, కేంద్ర మంత్రులను తాను తరచూ కలుస్తుంటానని అన్నారు. కొన్ని పనులు అయ్యాయని, ఇంకొన్ని పనులు కావాల్సి ఉన్నాయని మోదీ దృష్టికి తెచ్చారు. తెలంగాణ కూడా మిగిలిన రాష్ట్రాల్లా అభివృద్ధి చెందాలని, తెలంగాణ ప్రాజెక్టులపై మోదీ దృష్టి సారించాలని కోరారు. దేశానికి 10 శాతం జీడీపీ ఇస్తామని వాగ్దానం చేస్తున్నామని, మోదీకి విశాల హృదయం ఉందని కిషన్‌రెడ్డి చెబుతుంటారని, మోజీ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులకు సహకరిస్తే వేగంగా అభివృద్ధి చెందుతామని అన్నారు.

అస్సాం పీఠంపై హిమంత బిస్వా శర్మ ముద్ర..

- 102 మంది ఎమ్మెల్యేలతో ఏకగ్రీవంగా ఎన్నిక

టీ మీడియా , మే10,అస్సాం :

ముఖ్యమంత్రిగా హిమంత బిస్వా శర్మ వరుసగా రెండోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. ఆదివారం జరిగిన బీజేపీ, ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో ఆయన ఏకగ్రీవంగా నాయకుడిగా ఎన్నికయ్యారు. మే 12న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 126 స్థానాలకు గాను ఎన్డీఏ కూటమి 102 స్థానాలను (బీజేపీ 82) కైవసం చేసుకుని భారీ విజయం సాధించింది. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను కలిసి శర్మ ప్రభుత్వ ఏర్పాటుకు హక్కును ప్రకటించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు, ప్రధాని మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అస్సాం అభివృద్ధి, శాంతి స్థాపనే తన లక్ష్యమని ఈ సందర్భంగా శర్మ ఉద్ఘాటించారు.అస్సాం రాజకీయాల్లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా హిమంత బిస్వా శర్మ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. గౌహతిలో ఆదివారం (మే 10) జరిగిన భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్ష సమావేశంలో శర్మను తమ నాయకుడిగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని బీజేపీ కేంద్ర ప్రతినిధి, కేంద్ర మంత్రి జేపీ నడ్డా అధికారికంగా ప్రకటించారు.అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు ఈ సమావేశంతో తెరపడింది. ఎన్డీఏ కూటమిలోని పార్టీలన్నీ హిమంత బిస్వా శర్మ నాయకత్వంపై పూర్తి విశ్వాసాన్ని ప్రకటించాయి. హిమంత బిస్వా శర్మకు ప్రస్తుతం ఉన్న 102 మంది ఎమ్మెల్యేలు మద్దతు పలికారు. బీజేపీతో పాటు అతుల్ బోరా నాయకత్వంలోని అసోం గణ పరిషత్ ఎనిమిది తీర్మానాల ద్వారా శర్మకు మద్దతు తెలిపింది. బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ కూడా శర్మ వెంటే నడవాలని నిర్ణయించుకుంది.సమావేశం అనంతరం జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా నాయకుడి ఎన్నిక పూర్తయిందని తెలిపారు. "బీజేపీ నేత హిమంత బిస్వా శర్మ నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్‌కు అధికారిక ప్రతిపాదనను సమర్పించాం. 102 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన మద్దతు లేఖను అందించాం" అని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ నుంచి ఆహ్వానం అందిన వెంటనే ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని స్పష్టం చేశారు.హిమంత బిస్వా శర్మ ఎన్నిక పట్ల మిత్రపక్షాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. బీపీఎఫ్ ఎమ్మెల్యే రిహోన్ డైమరీ మాట్లాడుతూ, శర్మ దార్శనికత కలిగిన నాయకుడని కొనియాడారు. "డాక్టర్ హిమంత బిస్వా శర్మ నాయకత్వంలో అస్సాం రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత పురోగమిస్తుందని, ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని మేము ఆశిస్తున్నాం" అని ఆయన అన్నారు.గత ప్రభుత్వంలో శక్తివంతమైన మంత్రిగా, ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ వ్యూహకర్తగా పేరు తెచ్చుకున్న శర్మ, ఇప్పుడు ముఖ్యమంత్రిగా అస్సాం పగ్గాలు చేపట్టనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో శాంతి, అభివృద్ధిని కాపాడటమే కొత్త ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం.

చంద్రబాబు, పవన్ నివాసానికి ప్రధాని మోదీ

- గంటకు పైగా సమావేశం

టీ మీడియా, మే 9, హైదరాబాద్:

ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. హెచ్ఐసీసీలో నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా వర్చువల్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం హైదరాబాద్?లోని జూబ్లీహిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసాలకు వెళ్లారు.

- పవన్ కల్యాణ్‌కు పరామర్శ

ప్రధాని తొలుత పవన్ కల్యాణ్? ఇంటికి వెళ్లారు. పవన్ కల్యాణ్? ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని పరామర్శించారు. సైనస్ సమస్య కారణంగా పవన్ కల్యాణ్‌కు ఇటీవల శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పవన్ ఇంటికి మోదీ వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

- చంద్రబాబుతో గంటకు పైగా సమావేశం :

అనంతరం నారా చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రధానికి చంద్రబాబుతో పాటు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. చంద్రబాబుతో మోదీ సమావేశం గంటకు పైగా కొనసాగింది.సింధు ఆస్పత్రిని ప్రారంభించిన ప్రధాని మోదీ : అంతకుముందు గచ్చిబౌలిలోని సింధు ఆస్పత్రికి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్పత్రిని ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం సింధు ఆస్పత్రిని, సింధు ఆస్పత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సలను పరిశీలించారు. సింధు ఆస్పత్రి ప్రాంగణంలోని ఆలయంలో మోదీ పూజలు చేశారు. పరిసర ప్రాంతాల్లోనూ ఆరోగ్య సేవారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఇది ఒక ప్రశంసించదగ్గ ప్రయత్నమని, అత్యాధునిక సాంకేతికతనూ, నవీన ఆవిష్కరణలనూ సమన్వయం చేసేందుకు ఆసుపత్రి బృందం ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అభినందనీయమని ట్వీట్ చేశారు.

తిరుచిరాపల్లి ఈస్ట్ అసెంబ్లీ స్థానానికి విజయ్ రాజీనామా

టీ మీడియా ,మే 10 , చెన్నై :

తమిళనాడు సీఎం, టీవీకే అధినేత సి.జోసెఫ్ విజయ్ తిరుచిరాపల్లి ఆదివారం ఈస్ట్ అసెంబ్లీ నియోజక వర్గానికి రాజీనామా చేశారు. ఆయన పోటీ చేసిన మరో నియోజకవర్గం పెరంబూర్? స్థానాన్ని మాత్రం తన వద్దే అట్టిపెట్టుకున్నారని రాష్ట్ర అసెంబ్లీ సచివాలయం తెలిపింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందే విజయ్ తన రాజీనామా సమర్పించారని అధికారిక ప్రకటన చేసింది. తన రాజీనామా లేఖను మంత్రులు కేవీ సెంగొట్టియాన్?, పి. వెంకటరామన్??? ద్వారా అసెంబ్లీ ముఖ్యకార్యదర్శి కె.శ్రీనివాసన్?కు పంపించినట్లు తెలిపింది.

ఎందుకీ రాజీనామా?

తమిళ సినీ ఇండస్ట్రీలో దళపతిగా పేరుగాంచిన విజయ్? తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీని స్థాపించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా నేరుగా బరిలోకి దిగారు. మొదటిసారి ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, తిరుచిరాపల్లి ఈస్ట్?, పెరంబూర్? స్థానాలను తాను స్వయంగా పోటీ చేయడానికి ఎంచుకున్నారు. ఎన్నికల్లో 234 అసెంబ్లీ సీట్లకు గాను ఏకంగా 108 సీట్లను సాధించి విజయదుందుభి మోగించారు. అయితే నియమం ప్రకారం, ఆయన ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అందుకే నేడు తిరుచ్చి నియోజకవర్గానికి రాజీమానా సమర్పించారు.

టీవీకే ఎమ్మెల్యేల రాజీనామా

ఇంతకు ముందు, విజయ్ టీవీకే పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్నో అడ్డంకులు ఏర్పడ్డాయి. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 118కి విజయ్? 10 స్థానాల దూరంలో ఉండిపోయారు. దీనితో గవర్నర్? విజయ్? ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించలేదు.కాగా, డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు బీజేపీ గవర్నర్? రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్?ను అడ్డుపెట్టుకొని తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించే యోజనలో ఉన్నట్లు గుసగుసలు వినిపించాయి. దీనితో ఓ దశలో టీవీకే ఎమ్మెల్యేలు అందరూ రాజీనామా చేయాలనే యోజనలో పడ్డారని వార్తలు వచ్చాయి. ఇదే జరిగితే తమిళనాడులో మళ్లీ ఎన్నికలు జరిగే పరిస్థితి రావచ్చనే ఊహాగానాలు పెరిగాయి. దీనితో ఒక్కసారిగా తమిళనాడు రాజకీయాలు వేడెక్కాయి.

ఒక్కసారిగా సీన్ మారిపోయింది!

ఈ పరిస్థితుల్లో బీజేపీ ఎత్తుగడలను చిత్తు చేస్తూ కమ్యూనిస్టు పార్టీలు విజయ్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించాయి. అంతకు ముందే కాంగ్రెస్ పార్టీ డీఎంకే కూటమి నుంచి విడిపోయి విజయ్?కు మద్దతు ప్రకటించి ఉంది. మరోవైపు వీసీకే నాన్చినాన్చి చివరకు టీవీకేకు బేషరతు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇది జరిగిన కొద్ది సేపటికే ఐయూఎంఎల్ కూడా విజయ్?కు సపోర్టు చేస్తున్నట్లు వెల్లడించింది. దీనితో టీవీకే బలం ఒక్కసారిగా 120కు పెరిగింది. దీనితో విజయ్?ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గవర్నర్ ఆహ్వానించారు.

సరికొత్త అధ్యాయం స్టార్ట్

దీనితో విజయ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ఆదివారమే ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో విజయ్ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. అభిమానుల కోలాహలం, విజిల్ శబ్దాల నడుమ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ విజయ్‌తో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. దేవుడి సాక్షిగా విజయ్ ప్రమాణం చేశారు. తర్వాత 9 మంది టీవీకే నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో ఎన్. ఆనంద్, అధవ్? అర్జున, కేజీ అరున్ రాజ్, కేవీ సెంగొట్టియాన్, పి వెంకట రమన్?, ఆర్? నిర్మల్ కుమార్, రాజ్?మోహన్, డాక్టర్ టీకే ప్రభు, ఎస్? కీర్తన ఉన్నారు. మరోవైపు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కీలక దస్త్రాలపై విజయ్ సంతకం చేశారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందించే దస్త్రంపై తొలి సంతకం చేశారు. మహిళా భద్రత, మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసే దస్త్రంపైనా సంతకం చేశారు. తానేమీ రాజకుటుంబం నుంచి రాలేదని, అయినా ప్రజలు తనను స్వాగతించి మద్దతుగా నిలిచారని చెప్పారు. తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టలేనని ఆయన స్పష్టంచేశారు.

మంత్రి పొంగులేటిని కలిసిన బజ్జూరి

టీ మీడియా , మే10,కూసుమంచి:

కాంగ్రెస్ కూసుమంచి మండల నూతన అధ్యక్షులుగా నియమితులైన బజ్జూరి వెంకటరెడ్డి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ ఆదివారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించిన మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. తాను శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని బజ్జూరి వెంకటరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతి సత్యనారాయణ గౌడ్ , సుడా వైర్మన్ దుర్గాప్రసాద్, సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీఎంపీపీ బానోత్ శ్రీను నాయక్, సర్పంచులు బానోతు నాగేశ్వరరావు, నీలకంఠం ఎ ఎం సి డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, జర్పుల శ్రీను నాయక్ ,ఇందుర్తి వెంకటరెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బజ్జూరి నియామకం పట్ల కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపి ఆయనకి స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించారు. బజ్జూరిని సత్కరించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హఫీజుద్దీన్ కూసుమంచి గ్రామ సర్పంచి కొండ కృష్ణవేణి మహిపాల్ కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ వీరభద్రం నీలకంఠం పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్ ఆమరణ దీక్షకు కొత్త సీతారాములు సంఘీభావం

టీ మీడియా, మే 10, ఖమ్మం:

దేశ జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న ఓబీసీల హక్కుల సాధన కోసం పీసీసీ మాజీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు, ప్రభుత్వ సలహాదారు వీ. హనుమంతరావు చేపట్టిన ఆమరణ దీక్షకు ఖమ్మం జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కొత్త సీతారాములు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 ఏళ్లు పూర్తవుతున్నప్పటికీ జనాభాలో అధిక శాతం ఉన్న వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారంలో తగిన ప్రాతినిధ్యం దక్కకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేస్తామని బీజేపీ ప్రకటించిందని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకువచ్చి, పార్లమెంటులో చట్టం ద్వారా బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే జనగణనలో కులగణనను కూడా భాగంగా చేర్చాలని, తద్వారా చట్టసభల్లో ఓబీసీలు, మహిళలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు.రాజ్యాధికారంలో ఓబీసీలకు సముచిత వాటా, న్యాయమైన హక్కుల సాధన కోసం వీ. హనుమంతరావు చేపట్టిన ఆమరణ దీక్షకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కొత్త సీతారాములు తెలిపారు.

అమ్మ ప్రేమకు ప్రతిరూపంగా చిన్నారుల ప్రాణదీపమై రక్తదానం

టీ మీడియా, మే 10, ఖమ్మం:

అంతర్జాతీయ మాతృదినోత్సవాన్నిపురస్కరించుకుని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ రాకం శ్యామ్‌బాబు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ కొరెకొప్పుల రాంబాబు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతూ ప్రతి నెలా రక్తం కోసం ఎదురుచూసే చిన్నారులకు రక్తదానం చేయడం ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందన్నారు. “సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుగా నా కలం ఎంత బాధ్యతగా పనిచేస్తుందో, అవసర సమయంలో నా రక్తం కూడా అంతే వేగంగా స్పందించాలని నమ్ముతున్నాను. మనం ఇచ్చే కొద్ది మిల్లీలీటర్ల రక్తం ఒక చిన్నారి జీవితానికి ఆశాకిరణంగా మారుతుంది” అని రాంబాబు పేర్కొన్నారు. రక్తదానం అనేది కేవలం రక్తాన్ని ఇవ్వడం మాత్రమే కాకుండా, మరో ప్రాణానికి జీవం పోయడమేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.

డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, మే 10, ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ముదిగొండ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ముదిగొండ మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన గుడిపూడి బుచ్చిరామయ్య, మండల నాయకులతో కలిసి భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పసుపులేటి దేవేంద్రం, మాజీ జడ్పీటీసీ సభ్యులు బుల్లెట్ బాబు, అయినాల నరసింహారావు, మల్లెల అజయ్, వల్లభి సర్పంచ్ బిక్కాల భిక్షం, సామినేని వెంకటేశ్వరరావు, మహమ్మద్ అజ్గర్, వెంకటాపురం సర్పంచ్ కందుల బాలచందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంట వెంకట్రావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధితురాలికి భరోసా

- **మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆర్థిక సహాయం**

టీ మీడియా, మే 10, కురవి:

కురవి మండల కేంద్రానికి చెందిన పాల్వాయి సావిత్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆమెకు భరోసా కల్పించారు. బాధితురాలితో ఫోన్‌లో మాట్లాడిన సత్యవతి రాథోడ్, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. దేవుడి ఆశీస్సులతో త్వరలోనే కోలుకుంటారని ఆమె మానసిక ధైర్యాన్ని నింపారు. అలాగే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సహాయాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాదే నాగన్న బాధితురాలికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి ప్రశాంత్ పాల్గొన్నారు.

భాజాపా బహిరంగా సభకు తరలిన శ్రేణులు

టీ మీడియా, మే 10,కురవి:

తెలంగాణ భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ పేలియన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం విచ్చేయుచున్న సందర్భంగా కురవి మండల బీజేపీశ్రేణుల మండలఅధ్యక్షుడు కిషన్ నాయక్ ,ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ సభకు వెళ్ల బస్సులను జిల్లా కార్యదర్శి శ్రీరామోజు నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జిన్నె కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోడి రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు మాలోత్ వెంకన్న, సీనియర్ నాయకులు కొత్త వెంకటేశ్వర్లు ,రమేష్ నాయక్, నిమ్మశెట్టి సత్యం ,రాంజీ, రాము, వెంకన్న ,పిట్టల రాము ,భూత్ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, పాల్గొని బయలుదేరు వెళ్లారు.

ఇంటర్ అడ్మిషన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం

ఈ ఏడాది యథావిధిగానే ప్రవేశాల ప్రక్రియ

టీ మీడియా ,మే 10 , హైదరాబాద్ బ్యూరో



రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ అడ్మిషన్లను యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్?ను విలీనం చేసే అంశంపై అధికారులతో సమీక్షనిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఇంటర్ ప్రవేశాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండటం కారణంగా విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఇంటర్మీడియట్?ను రద్దు చేసి సీబీఎస్ఈలో మాదిరే 11, 12 తరగతులు నిర్వహించాలని ఫలితంగా డ్రాపౌవుట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదని గతంలోనే సర్కారు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొంది. దీంతో ఈ నెల 4వ తేదీన ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం షెడ్యూల్ విడుదల చేసిన బోర్డు మరుసటి రోజే షెడ్యూల్?ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణాలతో సీఎ రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

యథావిధిగా ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ

ఇంటర్మీడియట్?ను పాఠశాల విద్యలో విలీనం చేయటంలో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

అధికారుల్లో ఉల్లాసాన్ని నింపేందుకే క్రీడలు

టీ.మీడియా,మే10,చింతూరు:

రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది,ఐటీడీఏ అధికారులు, సిబ్బందికి క్రీడల్లో ఉల్లాసాన్ని నింపే విధంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చింతూరు డివిజన్ కేంద్రంలోని చింతూరు సంత మార్కెట్లో క్రికెట్ టోర్నమెంట్ కు రెవిన్యూ శాఖ తరపున జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ కెప్టెన్ గా,ఐటీడీఏ టీం తరపున చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ కెప్టెన్గా క్రికెట్ బరిలో దిగి మొదటి మ్యాచు ప్రారంభించారు. మొదటగా టాస్ గెలిచి చింతూరు ఐటీడీఏ టీం తరపున ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ మొదటిగా బ్యాటింగ్ ఎంచుకొని 20 ఓవర్లలో 109 రన్స్ చేసి ఆల్ అవుట్ అవ్వగా అనంతరం రెవిన్యూ టీం తరపున పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మొదటి బంతిలోనే ఫోర్ కొట్టి ఆటను ప్రారంభించారు. అదేవిధంగా రెవెన్యూ తరపున పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ వారి టీము 20 ఓవర్లలో 110 రన్స్ చేసి రెవెన్యూ టీము తరపున విజయం సాధించారు. రెవిన్యూ తరపున కెప్టెన్గా వ్యవహరించి రెవిన్యూ శాఖకు క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించినందుకు రెవిన్యూ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది.ప్రతి సంవత్సరం ఐటీడీఏ అధికారులకు, రెవిన్యూ శాఖ అధికారులకు సిబ్బందికి, అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి ఉద్యోగులలో ఆత్మవిశ్వాసాన్ని నింపే విధంగా ఎప్పటికప్పుడు ఉల్లాసంగా ఉండేవిధంగా ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ వారు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తి, ఐక్యత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు మరియు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం మరియు శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు.పరస్పర సహకారం,జట్టు భావన పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.టోర్నమెంట్‌లో రెవెన్యూ,పోలీస్, విద్య,వైద్య, పంచాయతీరాజ్ తదితర 8 శాఖల జట్లు పాల్గొనడం జరుగుతుందని విజేతలకు ట్రోఫీలు, మెమెంటోలు మరియు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా పోలవరం జిల్లాలోని రెండు చక్రాల వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి రెండు చక్రాల వాహనంలో ప్రయాణం చేసే విధంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపరిండెంట్ అమిత్ బర్దర్ బైక్ ర్యాలీని ప్రారంభించి రెండు చక్రాల వాహనంలో చింతూరులో హెల్మెట్ ధరించాలి,ప్రాణాల నుండి రక్షించుకోవాలని నినాదంతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కొంతమంది వాహనదారులకు జిల్లా కలెక్టర్ వారి చేతులమీదుగా హెల్మెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్,డీఎఫ్ ఓ శివకుమార్ గంగల్, ఓ ఎస్ డి పంకజ్ మీనా, ఎ.ఎస్.పి .బి. హేమంత్,తాసిల్దార్ హుస్సేన్,ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చలో ఇల్లెందును జయప్రదం చేయండి

- **అఖిలభారత ఐక్య రైతు సంఘం పిలుపు**

టీ మీడియా, మే 10, కొణిజర్ల:

దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభాలకు వ్యతిరేకంగా, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో నిర్వహించనున్న అఖిలభారత ఐక్య రైతు సంఘం ప్రథమ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు పిలుపునిచ్చారు.ఆదివారం కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి, పెద్దమునగాల, పల్లిపాడు, సింగరాయపాలెం, తీగల బంజర, గుబ్బగుర్తి, రామనరసయ్య నగర్, గద్దలగూడెం, అంజనాపురం గ్రామాల్లో నాయకులు విస్తృతంగా పర్యటించి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. దేశీయ వ్యవసాయ రంగానికి నష్టం కలిగించే భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ‘సంయుక్త కిసాన్ మోర్చా’ (ఎస్‌కేఎం) శక్తివంతమైన వేదికగా నిలిచిందని, అదే స్ఫూర్తితో ఐక్య రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల కోసం సమగ్ర చట్టాలు తీసుకురావాలని, జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 11, 12, 13 తేదీలలో ఇల్లెందు పట్టణంలో నిర్వహించనున్న జాతీయ మహాసభలకు రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్, రైతు సంఘం నాయకులు మేడికొండలరావు, కోయడ లక్ష్మీనారాయణ, తడకమళ్ల వెంకన్న, గుగులోత్ శివ, గండికోట బాబు, గోగుల వెంకన్న, ఆలకుంట వెంకన్న, సోములు, కృష్ణ, లక్ష్మణ్, శంకర్, ఉపేందర్, కొండలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం విజయ్ ఈ సవాళ్లను ఎలా అధిగమిస్తారు?

- ఐదేళ్లు అగ్నిపరీక్షేనా?

టీ మీడియా ,మే 10 , చెన్నై :

తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత, హీరో విజయ్ తమిళనాడు సీఎం పీఠాన్ని అధిష్టించారు. సీఎం సహా 9మంది మంత్రులతో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు సాధించి ముఖ్యమంత్రి అయిన విజయ్ సవాళ్లపై స్వారీ చేయబోతున్నారా? ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు సాధ్యమేనా? కేంద్రంతో చెలిమి ఎలా ఉండబోతోంది? సంకీర్ణ ప్రభుత్వానికి ఐదేళ్లు ఢోకా లేనట్టేనా? కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వేళ తమిళనాట ఉదయిస్తున్న ప్రశ్నలేవో తెలుసుకుందాం.

- సంకీర్ణ సర్కారును నిలుపుకోవడమే అతి పెద్ద సవాల్

హీరో విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ ఇప్పుడు తమిళనాడులో మైనారిటీ సర్కారును ఏర్పాటు చేసింది. మ్యాజిక్ ఫిగర్ 118లోని 108 స్థానాల్లు టీవీకే పార్టీవి. మిగతావి మిత్రపక్షాలైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలవి. దశాబ్దాల ద్రవిడ ఆధిపత్యాన్ని దెబ్బతీస్తూ విజయ్ అధికారంలోకి రావడాన్ని బలమైన ప్రతిపక్షాలుగా మారిన డీఎంకే (59 సీట్లు), ఏఐఏడీఎంకే (47 సీట్లు) సులభంగా అంగీకరించవు. ఏ క్షణంలోనైనా సంకీర్ణంలో చీలిక తెచ్చేందుకు అవి ప్రయత్నించడానికి అవకాశాలూ లేకపోలేదు. స్వల్ప మెజార్టీతో ఉన్న తన సంకీర్ణ సర్కారును ఐదేళ్ల పాటు స్థిరంగా నడపడం విజయ్ ముందున్న అతిపెద్ద సవాలు. ఈ ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగాలంటే భాగస్వామ్య పక్షాల మధ్య సయోధ్య ఉండాలి. వాటి మధ్య సమంజసమైన రీతిలో అధికార వికేంద్రీకరణ జరగాలి. కూటమిలోని మిత్రపక్షాలు మంత్రి పదవుల కోసం పోటీపడే అవకాశాలు ఉంటాయి. వాటి డిమాండ్లను గౌరవిస్తూ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా అసంతృప్తిని విజయ్ నివారించొచ్చు. ఎమ్మెల్యేల ఫిరాయింపులు జరగకుండా తన ఎమ్మెల్యేలను, మిత్రపక్షాలను కాపాడుకోవడం విజయ్‌కు ఒకరకంగా అగ్నిపరీక్ష లాంటిది.

- బలమైన ప్రతిపక్షాలను ఎదుర్కోవడం

తమిళనాడు రాజకీయాల్లో దశాబ్దాల చరిత్ర, పటిష్టమైన క్యాడర్ కలిగిన డీఎంకే, అన్నాడీఎంకే వంటి ద్రవిడ దిగ్గజాలను ప్రతిపక్షాలుగా ఎదుర్కోవడం విజయ్ ప్రభుత్వానికి అత్యంత కఠినమైన సవాలు. టీవీకేలో విజయ్?తో సహ చాలామంది కొత్తవారే. ఈ క్రమంలో తమిళనాడు రాజకీయాల్లో

పాతుకుపోయిన డీఎంకే, అన్నాడీఎంకేకు ఢీకొట్టడం అంత సులభం కాదు. ఈ రెండు పార్టీలను విజయ్ ఎలా ఢీకొంటారనేది ఆసక్తికరంగా మారింది. డీఎంకే మార్కు ద్రవిడ సిద్ధాంతానికి ప్రత్యామ్నాయంగా విజయ్ తన లౌకిక సామాజిక న్యాయం – తమిళ జాతీయవాదం లైన్‌ను గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కేవలం పెరియార్, అన్నాదురైలనే కాకుండా కామరాజ్, బీఆర్ అంబేద్కర్, వేలు నాచియార్ వంటి విభిన్న సిద్ధాంత కర్తల పేర్లను ప్రస్తావించడం ద్వారా ద్రవిడ పార్టీల ఏకస్వామ్యానికి విజయ్ గండి కొడుతున్నారు. ద్రవిడ పార్టీలు తమిళనాడులో అధికారంలో ఉన్న సమయంలో, ప్రతిపక్ష నేతలు గతంలో చేసిన అక్రమాలపై దర్యాప్తు చేయించాయి. ఈ వ్యవహారంలో విజయ్ ఎలాంటి వైఖరిని తీసుకుంటారు అనే దానిపై సర్వత్రా సస్పెన్స్ నెలకొంది. డీఎంకే, ఏఐఏడీఎంకేలు కేవలం రాజకీయ పార్టీలు కావు, అవి బలమైన మీడియా సంస్థలను, వ్యాపార సామ్రాజ్యాలను శాసిస్తున్నాయి. ఈ నెట్‌వర్క్‌ను తట్టుకుని ఐదేళ్ల పాటు నిలబడాలంటే విజయ్ కేవలం సినిమా ఇమేజ్‌పైనే కాకుండా, అత్యంత చాణక్యవంతమైన పరిపాలనపైనే ఆధారపడాల్సి ఉంటుంది.

- కేంద్రంతో సంబంధాలు

కేంద్ర ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న బీజేపీని సైద్ధాంతికంగా తానూ వ్యతిరేకిస్తానని విజయ్ ఇప్పటికే స్పష్టం చేశారు. దీంతో కేంద్రంతో విజయ్ ఎలాంటి సంబంధాలను కొనసాగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' విధానాన్నీ ఇప్పటికే ఆయన వ్యతిరేకించారు. ఇప్పుడు తమిళనాడు సీఎం హోదాలో కేంద్రంతో విజయ్ ఎలాంటి సంబంధాలను నెరుపుతారు అనేది కీలకమైన ప్రశ్న. ఏ రాష్ట్రమైనా ఆర్థికంగా మనుగడ సాగించాలంటే, సరిపడా నిధులు సమకూరాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం తప్పనిసరి. ఇప్పటికే తీవ్ర ఆర్థిక లోటులో ఉన్న తమిళనాడుకు కేంద్ర సహాయం అత్యంత అవసరం. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం కేంద్రంతో కలిసి పనిచేసేందుకు విజయ్ సిద్ధపడతారా లేదా అనేది వేచిచూడాలి. తమిళనాడు సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్నందున, విజయ్‌పై కేంద్రాన్ని వ్యతిరేకించాలనే ఒత్తిడి ఉంటుంది.

- పాలనపై పట్టు సాధించడం

రాజకీయాల్లో, పరిపాలనలో హీరో విజయ్‌కు ముందెన్నడూ అనుభవం లేదు. కోట్లాది రూపాయల బడ్జెట్, లక్షలాది మంది ఉద్యోగులు ఉన్న తమిళనాడు బ్యూరోక్రసీని (అధికార యంత్రాంగాన్ని) నడపడం కత్తిమీద సామే. ఎంజీఆర్, జయలలిత, ఎన్టీఆర్ వంటి సినీ దిగ్గజాలు మొదటిసారి ముఖ్యమంత్రులుగా అయినప్పుడు అనుభవజ్ఞులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో కోర్ టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. తన కార్యాలయంలో (సీఎంఓ) అత్యంత సమర్థులైన, అవినీతి మరకలు లేని రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అడ్వైజర్లుగా నియమించుకున్నారు. వారి సాయంతో కీలక ఫైళ్లను పరిశీలించారు. బడ్జెట్ రూపకల్పన చేయించారు. విజయ్ సైతం ఇలాగే చేస్తారా ? మరేదైనా కొత్త శైలిలో పాలనాపరంగా ముందుకు సాగుతారా అనేది తెలియాల్సి ఉంది. ఇక తమిళనాడు బ్యూరోక్రసీలో దశాబ్దాలుగా డీఎంకే, ఏఐఏడీఎంకే అనుకూల వర్గాలు బలంగా నాటుకుపోయాయి. విజయ్ వారిని ఒక్కసారిగా వేధించకుండా, తటస్థంగా ఉండే అధికారులను ప్రోత్సహిస్తూ క్రమంగా యంత్రాంగాన్ని తన అదుపులోకి తెచ్చుకోవడమే సురక్షితమైన మార్గం.

- హామీల అమలు ఎలా?

అన్నింటికంటే ముఖ్యం విజయ్ ఇచ్చిన హామీల అమలు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే ప్రకటించిన సంక్షేమ పథకాల అమలు అనేది ఇప్పటికే రూ. 8.5 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న రాష్ట్ర ఖజానాకు మోయలేని భారంగా మారనుంది. ఈ ప్రజాకర్షక హామీలను అమలు చేస్తూనే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం ముఖ్యమంత్రిగా విజయ్ ముందున్న అత్యంత సంక్లిష్టమైన టాస్క్. రాష్ట్రంలోని కోట్లాది మంది మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 అందించడం ప్రభుత్వానికి అతిపెద్ద ఖర్చు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఏడాదికి 6 ఉచిత ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు కూడా ఇవ్వాల్సి ఉంది. ఇక వ్యవసాయ రుణాల మాఫీ, ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగింపు పథకాలు ఉండనే ఉన్నాయి. ఈ హామీల అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తూనే, వాటికి అవసరమైన నిధులను సమకూర్చుకోవడంపై సీఎం విజయ్ ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ హామీల అమలులో జాప్యం జరిగితే ప్రతిపక్షాలు డీఎంకే, అన్నా డీఎంకే రాద్ధాంతం చేసే అవకాశాలు ఉంటాయి.

- కుల రాజకీయాలు

తమిళనాడు రాజకీయాలను శాసించే కుల సమీకరణాలను హ్యాండిల్ చేయడం హీరో విజయ్‌కు అసలైన అగ్నిపరీక్ష. తమిళనాడులో ఉత్తరాదిన వన్నియార్లు, దక్షిణాన ముక్కులదోర్, పశ్చిమాన గౌండర్లు, రాష్ట్రవ్యాప్తంగా దళితులు బలమైన సామాజిక వర్గాలుగా ఉన్నారు. విజయ్ తన పార్టీ సిద్ధాంతంలో కుల రహిత సమాజం అని ప్రకటించినప్పటికీ, ఆచరణలో అన్ని కులాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వక తప్పదు. ప్రభుత్వంలో కీలకమైన మంత్రి పదవులను వన్నియార్, గౌండర్, ముక్కులదోర్, దళిత సామాజిక వర్గాలకు జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయడం ద్వారా ఏ ఒక్క వర్గం కూడా దూరం కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. అన్ని కులాలను బ్యాలెన్స్ చేస్తూ విజయ్ ముందుకు సాగగలరా లేదా అనే దానికి కాలమే సమాధానం చెబుతుంది.

- కావేరి నదీ జలాల సమస్య

కర్ణాటకతో ముడిపడి ఉన్న కావేరి నదీ జలాల వివాదం తమిళనాడు డెల్టా రైతులకు జీవన్మరణ సమస్య లాంటిది. కావేరి వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం తమిళనాడుకు దక్కాల్సిన కచ్చితమైన నీటి వాటాను రాబట్టడానికి ఇప్పటివరకు రాష్ట్రాన్ని పాలించిన పార్టీలు న్యాయపోరాటాలు చేశాయి. టీవీకే కూటమిలోని కాంగ్రెస్ పార్టీయే, కర్ణాటకలోనూ అధికారంలో ఉంది. ఈ అంశాన్ని సానుకూలంగా మలుచుకొని, కర్ణాటకతో చర్చలు జరిపి కావేరి నదీ జలాల సమస్య పరిష్కారానికి విజయ్ చొరవ చూపుతారా అనేది వేచి చూడాలి.

- ప్రజల అంచనాలను అందుకోవడం

తమిళనాడు ప్రజలు దశాబ్దాలుగా వెండితెరపై చూసిన సూపర్ స్టార్ విజయ్‌ను ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టారు. అవినీతి అంతమైపోతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యువత, మహిళలు ఆయనపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ అంచనాలను అందుకోవడం విజయ్‌కు అత్యంత కఠినమైన పరీక్ష. ప్రభుత్వ కార్యాలయాలలోని అవినీతి అనేది ప్రధాన సమస్యగా ఉంది. దీని పరిష్కారానికి విజయ్ ఏవైనా విప్లవాత్మక విధానాలను అమల్లోకి తెస్తారా? అనేది రాబోయే రోజుల్లో తెలిసిపోతుంది. ఐటీ రంగం, తయారీ రంగం, పరిశ్రమల విస్తరణకు టీవీకే కూటమి సర్కారు ప్రోత్సాహాన్ని అందిస్తే రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఈ విషయంలో విజయ్ సర్కారు ఎలాంటి విధానాలతో ప్రజల ఎదుటకు వస్తుందో వేచిచూడాలి.

భూమి పూజకు హాజరు కావాలని ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రిక

టీ మీడియా ,మే 10 ,పెబ్బేరు :

పెబ్బేరు మండలంలోని జనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రెడ్డి సంఘం భవన నిర్మాణ భూమి పూజకు హాజరు కావాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి బాలకృష్ణ రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ మండల సీనియర్ నాయకులు రాంరెడ్డి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నేతల నివాళి..

- మృతిని కుటుంబానికి పరామర్శ

టీ మీడియా,మే10,సింగరేణి(కారేపల్లి):

కారేపల్లి మండలం తొడితలగూడెం గ్రామానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బండారు ప్రభాకర్ యాదవ్ తండ్రి బండారు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండారు వెంకటేశ్వర్లు లేని లోటు కుటుంబానికే కాక యాదవ సంఘానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం మృతుని కుమారుడు బండారు ప్రభాకర్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి యాదవ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బండారు రాములు, దేగల ఉపేందర్, పుట్టా ఉపేందర్, చెవుల నాగేశ్వరరావు, ఎం కోటయ్య, మేకల మల్లికార్జునరావు, బండారు నాగేశ్వరరావు, బండారు కరుణాకర్, బండారు సుధాకర్, పొదిలి సతీష్, మేడిద మల్లేష్, దుద్దుకూరు చంద్రరావు, రాచబంటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ

టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో :

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. టీయూడబ్ల్యుజే (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాధవరావు ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎండీ నసీరుద్దీన్, వనపర్తి పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్ లు ఆదివారం నంది హిల్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఒకేసారి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. వినతిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో చర్చించి అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ఊరేగింపు విజయవంతం



టీ మీడియా ,మే 10, ఆత్మకూర్:వనపర్తి జిల్లా ఆత్మకూరు చెరువు కట్ట నుండి శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి, గణపతి, సింహవాహన, బలిపీఠ, ధ్వజస్తంభ, బొడ్రాయి ల ఊరేగింపు కార్యక్రమం లో అత్యంత వైభవంగా నిర్మితమైన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాల్లో భాగంగా, విశేషంగా 10 వ తేదీ (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు చెరువు కట్ట నుండి పెద్దమ్మ తల్లి ఆలయం వరకు సాగే శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి, గణపతి, సింహవాహన, బలిపీఠ, ధ్వజస్తంభ, బొడ్రాయి ల ఊరేగింపు నకు ప్రజలు మహిళలు పెద్దలు దంపతులు సాంప్రదాయ దుస్తులలో పాల్గొని నీల తాళాలతో డబ్బులతో, భజనలతో ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సరదాగా వెళ్లారు.. శవాలై వచ్చారు

చెరువులో నలుగురు చిన్నారుల జలసమాధి

టీ మీడియా , మే10,అమరావతి:

మహారాష్ట్రలోని అమరావతిలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ఆ ప్రాంతాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. సరదాగా గడపాలని వెళ్లిన నలుగురు చిన్నారులు, చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబాల్లో తీరని వేదన మిగిలింది. అమరావతి నగరంలోని ఖోలాపురి గేట్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన నలుగురు చిన్నారులు, ఉదయం పూట వాకింగ్ కోసం ఇంటి నుండి బయలుదేరారు. నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో వారు సమీపంలోని ఘట్‌ఖేడా చెరువు వద్దకు చేరుకున్నారు. అక్కడ నీటిని చూడగానే స్నానం చేయాలనే ఉత్సాహంతో వారు చెరువులోకి దిగారు. అయితే, నీటి లోతును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో వారు ఒకరి తర్వాత ఒకరు నీటిలో మునిగిపోయారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారు ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడం గమనార్హం. మృతులను సోనాలి నరేంద్ర జోషి (16), ఆదిత్య నరేంద్ర జోషి (12), పాయల్ బాబ్లు పండిట్ (21), యశ్ గజానన్ కాక్నే (13) ముఖ్యంగా ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు మరణించడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పిల్లలు నీటిలో మునిగిపోవడం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు మరియు జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే ఖోలాపురి గేట్ పోలీసులు, జిల్లా విపత్తు నిర్వహణ బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. స్థానిక గ్రామస్థుల సహకారంతో సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టి, నలుగురి మృతదేహాలను చెరువు నుండి వెలికితీశారు. పిల్లలు చెరువులో స్నానానికి వెళ్లిన సమయంలో అక్కడ పెద్దలెవరూ లేకపోవడం వల్ల వారికి సకాలంలో సహాయం అందలేదని స్థానికులు చెబుతున్నారు. లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతానికి వెళ్లడం వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో ఘట్‌ఖేడా పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. వేసవి కాలం లేదా సెలవుల సమయంలో పిల్లలు నీటి వనరుల వద్దకు వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- విద్యుత్ బస్‌లను ఆర్టీసీ లకు ఇవ్వాలి
- నల్గొండలోకార్మికుల ప్రదర్శన

టీ మీడియా ,మే 10 ,నల్గొండ:

నూతనంగా అమలు లోకి తీసుకు వచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలనీ టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో నల్గొండలో ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన నల్గొండ సిఐటియు ఆఫీస్ నుండి క్లాక్ టవర్ చౌరస్తా వరకు జరిగింది. ఈ ప్రదర్శన లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు,ఉప ప్రధాన కార్యదర్శి జి. లింగమూర్తి,ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి, కోశాధికారి కె. ఎస్. రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీత, ఎస్. కృష్ణ, రాంచందర్,రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస్, బి యూ చారి,బత్తుల. సుధాకర్, నల్గొండ రీజియన్ నాయకులు నర్సింహా, రసూల్, శ్యామ్ తదితరులు నాయకత్వం వహించగా, రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన సభ్యులు ప్రదర్శన లో పాల్గొన్నారు. నూతనంగా అమలు లోకి తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, కార్మికుల పైన నిర్బంధం ఆపాలని, నోయిడా లో అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలనీ, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, విద్యుత్ బస్‌లలకే ఇవ్వాలని ప్రదర్శకుల నినాదాలతో నల్గొండ నగరం మార్మోగి పోయింది. అనంతరం ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సీఐటీయూ) రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నల్లగొండ లో ఎస్. కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరారెడ్డి హాజరయి ప్రసంగిస్తూ భారత కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చిందన్నారు . వాటికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న 30 కోట్ల మంది కార్మికులు జాతీయ సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఏప్రిల్ నుండి లేబర్ కోడ్ లను అమలు లోకి తెచ్చారు. నోయిడాలో కనీస వేతనం రూ 16,000 లకు పెంచాలని, 8 గంటల పని దినం అమలు చేయాలని పోరాడుతుంటే వారిని అరెస్టులు, జైలు పాలు జెస్తున్నారు. అందుకే దుర్మార్గమైన నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ఆర్టీసీ లను నిర్వీర్యం చేసే విద్యుత్ బస్సుల విధానం మార్పుచేసి వాటిని ఆర్టీసీ లకే కేటాయించలన్నారు. ఆర్టీసీ లో పని భారలు, వేధింపులు, యూనియన్ హక్కుల పునరుద్దరణ , ప్రభుత్వంలో విలీనం, 2021 నూతన వేతన సవరణ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా పోరాడి విజయం సాధించినందుకు అభినందనలు తెలయజేశారు. విలీనం అనంతరం వచ్చే సమస్య ల పరిష్కారం కోసం నేటి జనరల్ బాడీ సమావేశం లో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు జనరల్ బాడీ సమావేశం ఉద్దేశించి గత కార్యక్రమాల నివేదిక ప్రవేశపెట్టారు. ఐక్య పోరాటానికి ఎస్డబ్ల్యుఎఫ్ నిర్వహించిన పాత్ర, సమ్మెకు ఎస్ డబ్ల్యూ మద్దతు, సమ్మె సమయంలో అధికారుల సంఘానికి, మంత్రివర్గ ఉప సంగశీ ముందు చేసిన ప్రతిపాదనలను తెలియజేశారు. 2019 నుండి యూనియన్ నిర్బంధ కాలము నుంచి స్వతంత్రంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలపై, సంస్థ రక్షణ కోసం పోరాడిందన్నారు. 2021 నుండి 9 సంఘాలతో జేఏసీ ఏర్పడి పనిచేసింది అన్నారు. 2023 నుండి విడివిడిగా రెండు జేఏసీలు పనిచేస్తున్న కాలంలో కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండాలని, ఐక్య పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కార్మికులను చైతన్యం చేశామన్నారు. 2026 ఏప్రిల్ లో జరిగిన జేఏసీ సమ్మె పోరాటానికి మద్దతు తెలియజేసి, మిగతా సంఘాల మద్దతు కూడగట్టి ఏప్రిల్ 22 నుండి సంపూర్ణ సమ్మె జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోర్ మెన్ కమిటీ ముందు, ప్రభుత్వ మంత్రుల ఉప సంఘం ముందు విలీనము, అనంతర సమస్యలు,యూనియన్ పునరుద్ధరణ, ఉద్యోగ భద్రత, సర్వీస్ కండిషన్లు, పే స్కేలు అలవెన్స్ లపై సరియైన సూచనలతో వినతి పత్రాలు సమర్పించామన్నారు. విద్యుత్ బస్సుల విధానం లో మార్పు చేసి, వాటిని ఆర్టీసీలకు కేటాయించాలన్నారు. ప్రధాన కార్యదర్శి నివేదికపై వివిధ రీజనల్ నుండి హాజరైన కార్యదర్శులు చర్చలలో పాల్గొన్నారు. అనంతరం భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకున్నారు.

భవిష్యత్ కర్తవ్యాలు

విలీనము, విలీన అనంతరం వచ్చే సమస్యలపై, పే స్కేలు, సర్వీస్ కండిషన్లపై, పిఎఫ్, సిసిఎస్, ఎస్బిటి, ఎస్ ఆర్ బి ఎస్ సంస్థల పరిరక్షణ కొరకు సమగ్రమైన బుక్లెట్ కార్మికులలో పంచాలన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికులు, క్లర్కుల, మహిళా ఉద్యోగుల రాష్ట్ర సదస్సులు జరపాలన్నారు. అనంతరం వచ్చే నివేదికలను యాజమాన్యానికి సమర్పించాలన్నారు రీజియన్ జనరల్ బాడీ సమావేశాలు జరిపి సమ్మె విజయము , మిగిలిన సమస్యల కొరకు కార్మికులను చైతన్యం చేయాలన్నారు. జనరల్ బాడీ సమావేశానికి ముందు ఎస్డబ్ల్యుఎఫ్ జెండా ఆవిష్కరణ ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు ఆవిష్కరించారు. జనరల్ బాడీ లో లింగమూర్తి,కె. ఎస్. రెడ్డి, పి రవీందర్ రెడ్డి, బత్తుల సుధాకర్, రామచందర్, ఉపేంద్ర చారి, వివిధ రీజియన్ కార్యదర్శులు ప్రసంగించారు . నల్లగొండ రీజియన్ అధ్యక్షులు నరసింహ, ఎస్.కె గులాం రసూల్, శ్యామ్ పాల్గొన్నారు.

'హంటా వైరస్'పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- అప్రమత్తంగా ఉంటే చాలంటున్న వైద్యులు

టీ మీడియా ,మే 10 , హైదరాబాద్ బ్యూరో :

హంటా వైరస్? ప్రస్తుతం ఈ పేరు ప్రజల్లో కరోనా తరహాలో ఆందోళన రేకెత్తిస్తోంది. అట్లాంటిక్ మహాసముద్రంలోని ఓ క్రూయిజ్? నౌకలో వెలుగుచూసిన ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ వైరస్?కు కూడా నిర్దిష్ట మందులు లేకపోవడమే ఇందుకు కారణం. దీనికి సరైన నివారణ చర్యలను పాటించడమే నియంత్రణ మార్గమని వైద్యులు చెబుతున్నారు. మరి ఈ వ్యాధి రావడానికి గల కారణాలు, వైరస్ బారిన పడిన వారిలో కనిపించే లక్షణాలు, తీసుకోవాల్సి జాగ్రత్తల వంటి పూర్తి సమాచారాన్ని అందించేందుకు ఉస్మానియా మెడికల్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఉ మైక్రో బయాలజీ నిపుణులు డాక్టర్ శశికళతో 'ఈనాడు – ఈటీవీ భారత్'? ప్రత్యేక ఇంటర్వ్యూ ద్వారా తెలుసుకుందాం.

- హంటా వైరస్ నిజంగానే అంత ప్రమాదకరమా?

దక్షిణ కొరియాలోని హంటా అనే నది పక్కన ఈ వైరస్?ను? కనుగొన్నారు. అందుకే దీనికి 'హంటా వైరస్?' అని పేరు పెట్టారు. ఇది ప్రధానంగా ఎలుకలు, పందికొక్కులు, ఉడుతల వంటి జాతుల(రోడెంట్స్)లో నిక్షిప్తమై ఉంటుంది. వాటి మధ్య ఒక దాని నుంచి మరొక దానికి ఇది సోకదు. కానీ, వాటి మూత్రం, లాలాజలాన్ని మనుషులు నేరుగా తాకినప్పుడు ఈ వైరస్ వ్యాపించే అవకాశం ఉంది. ఇందులోనూ రకాలున్నాయి. అన్ని రకాల వైరస్?లు ప్రమాదకరం కావు. కానీ, ఇప్పుడు నౌకలో వెలుగుచూసిన 'హంటా ఆండిస్' అనే వైరస్ మాత్రం ప్రమాదకమే. ఇప్పటి వరకు మన దేశంలో ఈ వైరస్?కు సంబంధించిన కేసులు లేవు. తమిళనాడులోని వెలూర్?లో రోడెంట్ హ్యాండ్లర్స్? అనే ఎలుకల దగ్గర పనిచేసే వారికి 2008లో వెలుగుచూసింది.

– ఈ వైరస్‌లో మొత్తం ఎన్ని రకాలున్నాయి? ఇందులో మానవులకు వ్యాపించే రకాలేవి?

ఇందులో ప్రధానంగా మూడు రకాల వైరస్?లు మానవులకు సంక్రమిస్తున్నాయి. అందులో రెండు వైరస్? రకాలు ఉత్తర అమెరికాలో మరొకటి యూరోప్?లో గుర్తించారు. ఇక మిగిలిన రకాలన్నీ అంత ప్రమాదకరం కావు. ప్రమదకరమైన రకాల వైరస్? కేసులు కూడా ప్రత్యేకించి కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయి. ఎలుకల జాతి వంటి చిన్న జంతువులను మనం తాకాల్సిన పరిస్థితి వచ్చినా, మాస్క్?, హ్యాండ్? గ్లౌవ్స్ ధరిస్తే వైరస్? బారినుంచి పడకుండా ఉండే అవకాశముంది.

- ఈ వైరస్? సోకితే ప్రతీ ముగ్గురిలో ఒకరు చనిపోతారంటున్నారు. నిజమేనా?

ఈ వ్యాధి బారిన పడిన వారిలో 40 నుంచి 50 శాతం వరకు ప్రాణాపాయం ఉంటుంది. దీనికి యాంటీ వైరల్ చికిత్స ఉండదు. లక్షణాలకు తగిన ట్రీట్మెంట్ మాత్రమే అందిస్తారు. కానీ, ఎబోలా వైరస్? వచ్చిన వారిలో 60 నుంచి 70 శాతం వరకు మరణ రేటు ఉంది. కరోనా, ఎబోలాతో పోలిస్తే దీని మరణ రేటు కాస్త తక్కువనే చెప్పవచ్చు.

ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సోకుతుందా? లేదా ఎలుకల నుంచి మాత్రమే వ్యాపిస్తుందా?

ముందుగా ఎలుకల నుంచి మాత్రమే మనుషులకు సంక్రమిస్తుంది. కానీ, ఆ తర్వాత ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఇది మన శరీరంలోకి ప్రవేశించిన వైరస్ సంఖ్య ఆధారంగా 1 నుంచి 8 ఎరాల్లో లక్షణాలు కనిపిస్తాయి.

- ఈ వైరస్ వ్యాపిస్తే కనిపించే లక్షణాలేంటి?

దీని బారిన పడిన వారిలో ముందుగా న్యుమోనియా వంటి లక్షణాలు కనిపిస్తాయి. జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. నిదానంగా పల్మరీ ఎడెమా వస్తుంది. లెఫ్టోస్పైరసీస్ అనే బ్యాక్టీరియా సోకినప్పుడు వచ్చే జ్వరం (ర్యాట్? ఫీవర్) లాగే ఉంటుంది. ఎక్కువగా ఎలుకలు, అడవి జంతువులకు దగ్గరగా ఉండేవారికే ఇది వచ్చే అవకాశముంది. హైదరాబాద్? పలు ల్యాబ్?ల్లోనూ ఈ వ్యాధి నిర్ధారణ చేస్తున్నారు. యాంటీబాడీస్? గానీ లేదా రివర్స్ ట్రాన్స్‌క్రిప్షన్ పాలిమరేస్ చైన్ రియాక్షన్ (ఆర్?టీపీసీఆర్)? చేసినా తెలిసిపోతుంది. మొదటి దశలో గుర్తిస్తే వారిని ఐసోలేషన్?లో ఉంచి ఇతరులకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తపడొచ్చు.

ప్రస్తుతం ఈ వ్యాధి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం ఉందంటారా?

దీని గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదు. ఇప్పటిదాకా ఉత్తర, దక్షిణ అమెరికాలో గుర్తించినప్పటికీ, మన దేశంలో ఈ కేసులు రాలేదు. ప్రస్తుతం అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.